

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,6 అక్టోబర్ 2025

8 పేజీలు


# నేడు పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం సమీక్ష

- పూర్తి పరిహారం కోసం ఇంకా నిర్వాసితుల ఎదురు చూపులు
- ఇళ్ల నిర్మాణంలో ఇక పరుగులు - ఇప్పటికే కొలిక్కి వచ్చిన ప్రాజెక్టు పనులు



**ఏలూరు,సూర్యప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును అనుకున్న సమయంలోనే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా తీసుకోగా కేంద్రం సైతం ప్రాజెక్టు పనులు పై దృష్టి సారించింది. ఆంధ్రుల జీవనాడిగా ఈ ప్రాజెక్ట్‌ను అభివర్ణ నించిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే 2027 నాటికల్లా ప్రాజెక్టు పనులు పూర్తి అవుతాయని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు తాజా పరిస్థితిలపై కేంద్రం దృష్టి సారించింది. ఈమేరకు చర్చించేందుకు సోమవారం ఢిల్లీ రావాలిసిందగా రాష్ట్ర జలవనరుల మంత్రినిమ్మలరామానాయుడుతోసహముఖ్యఅధికారులను ఆహ్వానిచ్చింది. వాస్తవానికి ఇప్పటికే ప్రాజెక్టు పనుల్లో ఒకింత పురోగతి సాధించే ప్రయత్నం జరిగింది.ఇప్పటివరకు 79శాతం పనులు ఒకకొలిక్కి వచ్చాయి.ఎటుతిరిగి డయాఫ్రం వాల్ ఇంతకుముందు వైసీపీహయాంలో దెబ్బ తినడంతో దానికి రూ.900 కోట్ల అదనపు వ్యయంతో పునర్ నిర్మించాలిసి వచ్చింది.దీన్ని ఈడిసెంబర్ నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ తరువాత ప్రధాన డాం నిర్మాణ పనులకు దిగుతారు. అయితే ప్రాజెక్టు తొలిదశ 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలో పూర్తి అయ్యే నాటికి ఆలోపే సహాయ, పునరావాసం పనులు పూర్తి చేయాలని కేంద్రం ఇంతకుముందు రాష్ట్ర ప్రభుత్వంకు సూచింది.

**- ఇప్పటికీ వెనుక బాటే -** ప్రాజెక్టు పరిధిలో కాలనీల నిర్మాణం, గృహ నిర్మాణం, పరిహారం చెల్లింపులో ఇంకా వెనుక బాటే కనిపిస్తోంది. సహాయ పునరావాసం కింద దాదాపు 75 కాలనీలు, 34వేల గృహాలను నిర్మించాలిసి ఉంది. అయితే వైస్ జగన్ హయంలో కాలనీల నిర్మాణంలో బాగా వెనుక బడ్డారు. దీనికి తోడు కరోనా కష్టాలు,దిగువ స్థాయిలో లోపాలు వెరసిసహాయపునరావాసంపై పెనుప్రభావం చూపింది.ఇప్పటికే పరిహారం చెల్లింపులోను ఇంకా సమస్య వెన్నాడు తూనే ఉంది.దాదాపు 38వేల నిర్వాసిత కుటుంబాలకు పరిహారంనగదు రూపంలో చెల్లించాలి. దీనిలో ఇప్పటి వరకు 20 వేల కుటుంబాలకు కొంతలో కొంత పరిహారం చెల్లించి నాఇంకా 18వేల కుటుంబాలకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. విడతలు వారిగా నగదు చెల్లింపులు

తరువాయి 2లో..

# పోలవరం నిర్మాణంలో కూటమి ప్రభుత్వం విఫలం

- నిర్వాసితులను గాలికి వదిలేశారు
- అఖిలపక్షం ఏర్పాటు చేయాలి
- జనగణనతో పాటు కులగణన చేపట్టాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘోరంగా విఫలం చెందారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు జరిగిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలవరం ప్రాజెక్టు 2027కి పూర్తి చేస్తామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను సకాలంలో వినియోగించి యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వలేని స్థితిలో ఉండి 2027కి

తరువాయి 2లో..

# సీసీ కెమెరాల పర్యవేక్షణలో భారీగా కోడి పందాలు

- నిబంధనలకు విరుద్ధంగా పందాలు





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరు ప్రాంతంలో యదేచ్ఛగా జరుగుతున్న కోడిపందాలతో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న వైనం.దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నిబంధనలకు విరుద్ధంగా భారీగా కోడిపందాలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలో పేకాటకోడిపందాలు జోరందుకున్నాయి. నాయకుల అండతండలతో బరితెగించిన పందెం రాయుళు మాకు అడ్డు చెప్పేవారే లేరంటూ పందాలు జోరుగా నిర్వహిస్తున్నారు. కైకలూరు మండలం చిన్న కొట్టాడగ్రామంలో కొల్లేరులోకి

తరువాయి 2లో..

# శానిటరీ అధికారి వేధింపులతో కార్మికుడు మృతి : ఆసుపత్రి వద్ద ధర్నా





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం, భాగ్యలక్ష్మిపేటలో అవుట్‌సోర్సింగ్‌శానిటరీ కార్మికుడు కూనపాముల నాగముని (51) గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నంచేసిఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందాడు. వయస్సు రీత్యా పెద్దవారు కావడం, గడ్డిమందుతాగడంతో పరిస్థితి విషమంగా మారింది. తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ నాగముని ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. దీంతో ఆసుపత్రి వద్ద మృతుని కుటుంబసభ్యులు,కార్మికసంఘ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో బైఠాయించి మృతదేహాన్ని తరలించ బోమంటూ నినాదాలు చేశారు. శానిటరీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని,మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని

తరువాయి 2లో..

# నేడు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల పంపిణీ



## : జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 6వ తేదీ ఏలూరులో జిల్లా స్థాయిలో 'స్వచ్ఛాంధ్ర అవార్డులు' సాధించిన వారికి అవార్డులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు.ఈనెల 6వ తేదీ సోమవారం ఏలూరు సర్.సి.ఆర్.రెడ్డి డిగ్రీకాలేజ్ ఆడిటోరియంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాల శాఖామంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌చే 'స్వచ్ఛాంధ్ర అవార్డులు' సాధించిన వ్యక్తులు, సంస్థలను సన్మానించి, అవార్డులు పంపిణీ చేయడం

తరువాయి 2లో..

# నేడు స్వచ్ఛతా అవార్డులు అందజేత

- 1 రాష్ట్ర స్థాయి, 49 జిల్లా స్థాయి అవార్డులు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర జిల్లా స్థాయి అవార్డులను ఈ నెల 6న అందజేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి అవార్డును, 9 జిల్లాస్థాయి అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

రేపు రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయి అవార్డును ప్రధానం చేయడం జరుగుతుందని, అలాగే జిల్లా స్థాయిలో ఈ నెల 6న సోమవారం జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు సాయంత్రం 4గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో49 స్వచ్ఛత అవార్డులను ప్రజా ప్రతినిధులు

తరువాయి 2లో..

# పోలవరం నిర్మాణంలో కూటమి ప్రభుత్వం విఫలం

**మొదటిపేజి తరువాయి**

పోలవరం ప్రాజెక్టు ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్న ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను గాలికి వదిలేసారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్లకు ఎత్తు తగ్గిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని ధ్వజమెస్తారు.రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో జరిపేందుకు,నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జన గణనతో పాటు కులగణన చేపట్టాలన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,తెలంగాణలో జనగణన, కులగణన చేసి స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నదని తెలిపారు.తెలంగాణలో బి.సి.,లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉదహరించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణన తో పాటు కుల గణన చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కులాలలో ఆధిపత్య వర్గం మాత్రమే పదవులు అనుభవిస్తున్నాయని,మిగిలిన కులాలు నేటికీ అంటరాని వారిగా మిగిలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏలూరు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన జీలుగుమిల్లిలోని 5 గ్రామాలలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తున్న దని విమర్శించారు.జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ పరిధిలో గిరిజనులు అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సిపిఐ అనేక పోరాటాలు చేసిందని,పలుమార్లు విజ్ఞాపన పత్రాలు అందజేసిందని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల పర్యవేక్షణలో భారీగా కోడిపందాలు

**మొదటిపేజి తరువాయి**

వెల్లే డొంక రోడ్డులో పందాలు నిర్వహిస్తున్నారు. ఆ గ్రామంలో కూటమికి చెందిన ఒక నాయకుడు అండదండలతో ఆయన ఇంటి సమీపంలో సిసికెమెరా పర్యవేక్షణలో కోడిపందాలు నిర్వహిస్తున్నారంటే వాళ్ల స్థాయి ఏ రేంజ్‌లో ఉందో ఇట్టే అర్థమవుతుంది. పండగ సమయాల్లో పందాలు జరుగుతున్నాయి అనే విషయం అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. చట్ట వ్యతిరేకంగా పందాలు పేకాట ప్రోత్సహిస్తున్ననాయకులు,పందెంరాయుళ్లపైచర్యలు తీసుకోరా ?అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి పందెం రాయుళ్లు పోటీపడి లక్షలాది రూపాయలు చేతులు మారుతూ పందెంకట్టిఆటలో పాల్గొంటున్నారు.ఇప్పటికైనాపోలీస్ అధికారు లు స్పందించి సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ సామర్లకోట శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో కైరా ఎమర్జన్సీ & ట్రామా సెంటర్ వారి సౌజన్యంతో ఆదివారం ఎముకలుకి సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని లయన్స్ మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ భార్గవ్‌లు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వెన్ను నొప్పి, మోకాళ్ళ నొప్పి, భుజం నొప్పి, తుంటి నొప్పి,ఎముకలకు సంబంధించిన అన్ని పరీక్షలు, మహిళలకు సంబంధించిన పరీక్షలు, షుగర్,బిపి మరియు సాధారణ వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్లు టి.వెంకట భార్గవ్, కర్రి నిరూప, సిహెచ్ అజయ్ రాకేష్, నంబూరు స్నేహ, ఆశా రమ్య తదితర కైరా ఎమర్జన్సీ ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు, బడుగు సీతారామరాజు, ఏలేటి రమేష్, బర్రె కృష్ణ మోహన్, చిత్తలూరి వీర్రాజు, ఈదల ఈశ్వర కుమార్, ఆదినారాయణ రెడ్డి, గిడుతూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాలా కనకదుర్గని దర్శించుకున్న సలాది...

### పట్టు కండువా వేసి అమ్మవారి చిత్రపటంతోసత్కరించిన ఆలయ కమిటీ...

**కాకినాడ రూరల్ :** అమ్మలగన్న అమ్మ బాల కనకదుర్గమ్మ అని జనసేన సీనియర్ నాయకులు హైకోర్టున్యాయవాది సలాది శ్రీనివాస్‌బాబు అన్నారు.స్థానిక రాయుడుపాలెం శేషాద్రినగర్‌లో బాలా కనకదుర్గమ్మ ఆలయం వద్ద మహా అన్నసంతర్పణ కార్యక్రమంలో సలాది ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి ఆధ్వర్యంలో పట్టు కండువా వేసి బాలా కనకదుర్గమ్మ చిత్రపటంతో సలాదిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిస్సయిన మహిళ కేసు సేదించిన గండేపల్లి పోలీసులు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన 19 సంవత్సరాల అనామిక మిస్సింగ్ కావడం జరిగింది.దానిపై గండేపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, జగ్గంపేట CI వైఆర్‌కె ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి నెల్లూరు జిల్లాలో భద్రంగా ట్రేస్ చేయుట జరిగింది. సదరు అనామికను నెల్లూరు నుండి గండేపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఆమె తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుంది అని సీఐ వైఆర్ కే శ్రీనివాస్ తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దగ్ధం

**కొత్తపేట,మేజర్ న్యూస్ :** షార్ట్ సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దగ్ధమైన సంఘటన చోటుచేసుకున్నట్లు లీడింగ్ ఫైర్ మాన్ ఎస్.కె సంధాని తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బిళ్లకూరు గ్రామ శివారు తరెట్ల వారి పేటలో గోడ శ్రీనివాసరావు కి చెందిన తాటకు ఇల్లుఆదివారం ఉదయం కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.1.50 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు సంధాని తెలిపారు.

**- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు..**

బిళ్ళకుర్రు గ్రామ శివారు తరిట్ల వారి పేటలో ఆదివారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాద బాధితులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. బాధితులకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వం తరపున తగిన సాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, కముజు గంగాధర్,ఎంపీటీసీ చిత్రపు ఆనంద్ బాబు,వాకాడ చిన్న,పల్లి పెంటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ పిలుపునిచ్చారు. రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల, రాజమండ్రి వారి ఆద్వర్యంలో స్థానిక సిరిగిందలపాడు రామకృష్ణ మిషన్ ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియజేసారు. వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులకు డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ సంపత్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగుల్లో 47 మందికి రక్త పరీక్షలు, ఎక్సరేలు 11మందికి, ఈసిజీ ఒకరికి, థైరాయిడ్ టెస్ట్‌లు ఆరుగురుకి, ఫిజియోథెరపీ 12మందికి నిర్వహించి,రోగులకు మందులు అందజేసినట్టు స్వామిజీ తెలియజేసారు. రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఇన్చార్జి స్వామి లోకమయనందజీ మహారాజ్ వైద్యశిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఉచితవైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని,సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని స్వామిజీ విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామిజీ తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో ఏజెన్సీ గ్రామాలకు చెందిన రామకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం సమీక్ష

**మొదటిపేజి తరువాయి**

జరగడం అది నుంచి నిర్వాసితులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. ఈ అంశంపై కేంద్రం దృష్టి పెట్టింది. సోమవారం జరగ నున్నసమీక్షలో దీనిపై తుది నిర్ణయంకు రానున్నారు. ఇప్పటికే పరిహారం చెల్లింపుపై తగినన్ని నిధులు విడుదల చేయాలిసిందిగా ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామ్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఇంకో వైపు ప్రాజెక్టు పరిధిలో 75కి పైగాకాలనీలను నిర్మించాలని ఇంతకుముందు నిర్ధారణ . అయితే ఇప్పటి వరకు కేవలం 28 కాలనీలు మాత్రమే పూర్తి అయ్యాయి. వీటిలో 34వేల గృహాలకు గాను కేవలం 50శాతం కూడా పూర్తి కాలేదు. అధికారిక లెక్కల ప్రకారం 15వేల గృహలను మాత్రమే పూర్తి చేశారు. ఢిల్లీలో జరిగే సమీక్షలోను ఈఅంశంపై చర్చించే అవకాశం ఉంది.

**- నిమ్మల పట్టుదల -** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టు పనులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు సైతం పోలవరం ప్రాజెక్టు పనులు, పునరావాసం పై అధికారులుతో సమీక్ష చేస్తూనే మరోవైపు దిగువ స్థాయి లో వాస్తవ పరిస్థితి ని అంచనా వేస్తున్నారు. నిర్వాసితులు తనను కలిసినప్పుడు వారి సమస్యల పరిష్కరించాలని అధికారుల ను అనేక సార్లు కోరారు. ప్రత్యేకంగా భూసేకరణలో ఇప్పటి వరకు ఇంకా పెండింగ్ లోనే ఉన్న 9వేల ఎకరాలను పూర్తి చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు.ఎట్టి పరిస్థితి లోను 2027 నాటికీ ప్రాజెక్టు పూర్తి అవుతుందని మంత్రి నిమ్మల ధీమాగా ఉన్నారు. దీనికి తోడు పెండింగ్ బిల్లు లు క్లియర్ చేయక పోవటం పై ఇంకో వైపు కాలనీల కాంటాక్ట్‌ర్‌లు తీవ్ర ఆందోళన లో ఉన్నారు.

## శానిటరీ అధికారి వేధింపులతో కార్మికుడు మృతి : ఆసుపత్రి వద్ద ధర్నా

**మొదటిపేజి తరువాయి**

యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు తాడేపల్లిగూడెంలో అవుట్ సోర్సింగ్ శానిటరీ వర్కర్ నాగముని మృతి చెందడంతో ఆదివారం ఆసుపత్రివద్ద మృతుని కుటుంబ సభ్యుల ఆందోళనతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒక దశలో మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో ఆసుపత్రి గోడలలో ఉన్న అద్దాలు పగిలాయి.పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా మృతదేహాన్ని తరలిస్తుండగా పోలీసులు,కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.పట్టణ సీఐ ఆది ప్రసాద్,సర్కిల్ ఇన్స్పెక్టర్ బాదం శ్రీనివాస్ వారి సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి, మృతుని మరణానికి ఆసుపత్రికి సంబంధం లేదని, ఆసుపత్రి వద్ద ధర్నా చేయడం తగదని నచ్చజెప్పి మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువులు తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి వెళ్లి అక్కడ నిరసన చేపట్టారు. ఎమ్మార్వో ,సిఐ ఆది ప్రసాద్ లు కార్మిక సంఘ నాయకులతో రాత్రి పొద్దుపోయే వరకు చర్చలు జరిపారు.

## నేడు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుల పంపిణీ

**మొదటిపేజి తరువాయి**

జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు,స్థానికసంస్థల ప్రతినిధులు, అధికారు లు పాల్గొంటారన్నారు.

## నేడు స్వచ్ఛతా అవార్డులు అందజేత

**మొదటిపేజి తరువాయి**

అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రు లు, రాజ్యసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.అవార్డులు పొందిన అన్ని శాఖల అధికారులు, అవార్డుగ్రహీతలుహాజరై అవార్డులను స్వీకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

# సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం






– 'థాంక్యూ' కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి,మేజర్ న్యూస్ : రెండవ రోజు సైతం కొనసాగుతున్న ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం సంబరాలు. ఆదివారం ఉదయం పినకడిమి గ్రామంలో యువశక్తి ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 'థాంక్యూ' కార్యక్రమంలో ఆటో డ్రైవర్ సోదరులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద,బడుగు, బలహీన, వర్గాలకు, శ్రామిక, కార్మిక సహా అన్ని రంగాలకు చెందిన ప్రతి ఒక్కరికి కూడా కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి వారి అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని,రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో కృషి చేసి అండగా నిలుస్తుందని అన్నారు.

## ఆటో, క్యాబ్, బస్,లారీ, టిప్పర్ డ్రైవర్ లందరికీ సహాయం అందించాలి : సిపిఎం



ఏలూరు,మేజర్న్యూస్ : కూటమి ప్రభుత్వం లైసెన్స్ ఉన్న ఆటో, క్యాబ్, బస్, లారీ, టిప్పర్ డ్రైవర్ లందరికీ సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తామన్న హామీ నిలబెట్టు కోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు జిల్లా కార్యదర్శి ఏ రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆచరణలో ఆటో, క్యాబ్ వాహన యజమానులకు మాత్రమే జిల్లాలో 15వేల రూపాయలు చొప్పున 10,655 మందికి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ముందు రవాణా రంగ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, అధిక పెనాల్టీలకు అవకాశం కల్పించిన జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన అమలు చేయలేదని పేర్కొన్నారు.15 నెలలు గడుస్తున్న సంక్షేమ బోర్డు విధివిధానాల కోసం ప్రాథమికంగా ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు తగ్గించింది లేదని ఎద్దేవ చేశారు. ప్రైవేట్ సంస్థలు ఇష్టానుసారముగా ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగితే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండదని తెలిపారు. ఆటో,క్యాబ్ డ్రైవర్లకు 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడం మోసపూరితమని విమర్శించారు.

## 22న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ధర్నా

ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఏజెన్సీ ఏరియాలో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు , గిరిజనేతరులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూఈ నెల 22న ఐటిడిఏ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్ణయించినట్లు మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం కారం ధారయ్య అధ్యక్షతన జరిగింది. జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెంలో నిర్మించనున్న నావీ ఆయుధ డిపోపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఈ నెల 9వ తేదీన ఐదు గ్రామాల్లోని ప్రజలను సిపిఐ నాయకత్వం కలుసుకోవాలని నిర్ణయించినట్లు చైతన్య తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ,జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మున్వీర్, బాడిశ రాము, జె వి రమణ రాజు, రెడ్డి శ్రీనివాస్ డాంగే, నిమ్మగడ్డ నరసింహ, వర్క శ్యామల, కొన్నే లక్ష్మయ్య,తొర్లపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవ రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన భవాని



మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్, మండవల్లి మండలం చిన్న అగ్రహారం కిలాడి శ్రీనివాసరావు, జ్యోతిల కుమార్తె భవాని సర్దార్ వల్లభాయ్ పటేల్, గాంధీ జయంతి సందర్భంగా జాతీయ స్థాయిలో "డాక్టర్ ఎపి.జె.అబ్దుల్ కలాం సేవ రత్న నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. వృత్తి 'హిందీ టిచర్ పనిచేస్తుంది. మానవ సేవే మాధవ సేవ"అంటు తనకున్న కాస్త సమయంలో సమాజ సేవ చేస్తూన్న భవాని ని మనం ఫౌండేషన్ వారు గుర్తించి జాతీయ స్థాయిలో 'డాక్టర్ ఎపి.జె.అబ్దుల్ కలాం సేవరత్న నేషనల్ అవార్డుతో భవాని అతిరథమహారథుల సమక్షంలోఈ నెల 23 తారిఖున హైదరాబాద్, చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో సన్మానించనున్నారు,20 సంవత్సరాల క్రితం తన తండ్రి రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు కనీసం వైద్యం చేయమని కాళ్ళు పట్టుకుని బ్రతిమాలినా ఎవరు ముందుకు రాలేదని,ఎంతో అల్లారుముద్దుగా పెంచిన తన తండ్రిని,నేనే స్వయంగా ఆటోలో ఎత్తుకొని నాతండ్రిని హాస్పిటల్కి తీసుకువెళ్ళిన నా తండ్రిని బ్రతికుంచకోలేకపోయాను,సరైన సమయంలో చికిత్స అందక నాతండ్రిని బ్రతికుంచకోలేకపోయాను అని,ఇలాంటి స్థితి ఎవరికి రాకూడదని,కరోనా సమయంలో కూడా ఎంతో మందికి వైద్యం అందించి,ఆహారం లేని వారికి ఆహారం, వైద్యం అందని వారికి వైద్యం,బ్లడ్ అవసరం అయిన వారికి బ్లడ్ ఇలా ఎన్నో రకాలుగా సమాజ సేవ చేస్తూనాజీవితంలో కోల్పోయిన ,దూరం అయిన అన్ని బంధాలు అనుబంధాలు,ప్రేమలు,వాళ్ళలో చూసు కుంటూన్నానని,మనం ఒకరికి సహాయం చేస్తే భగవంతుడు మనకు అవసరం అయినసహాయం చేస్తారనిభవానిఈసందర్భంగా తెలియచేశారు.

## ఆటో డ్రైవర్ కళ్ళలో సంతోషం నింపిన కూటమి ప్రభుత్వం

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామపంచాయతీలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష విజయభాస్కర్ ఆదేశాలతో ఆటో డ్రైవర్ సేవలో పథకం ఆటో డ్రైవర్లతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి (శ్రీనివాస్) మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి మాట నెరవేర్చిందని, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అందరూ హర్షధ్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



జంగారెడ్డి గూడెం ,మేజర్ న్యూస్ : పట్టణ గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారి దసరా నవరాత్రుల ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కరాటం రాంబాబు, జెట్టి గురునాధరావు, కొండ్రెడ్డి కిషోర్, పరిమి సత్తిపండు,మండవల్లి విజయసారధి (సోంబాబు) ,వందనపు వెంకటేశ్వరరావు,డికెడి సత్యనారాయణ, పెనుమర్తి రామ్ కుమార్,వగ్యాల పుల్లారావు,నడిపల్లి అంజనరావు,మహంకాళి బలరాం రాంబాబు,తదితరులు పాల్గొన్నారు. లతిక సూర్య స్వీట్స్ ఆకుల రామచంద్రరావు సమర్పించిన 115 కేజీల డ్రై ఫ్రూట్ లడ్డూను రూ.1లక్ష 55 వేలకు పాట పాడి నడిపల్లి అంజనరావు కైవసం చేసుకున్నారు. భక్తాంజనేయ స్వీట్స్ గుబ్బల రాంబాబు అందించిన 91 కేజీల డ్రైఫ్రూట్ లడ్డును వందనపు వెంకటేశ్వర రావు రూ.57,789లకు పాట పాడి కైవసం చేసుకున్నారని కమిటీ చైర్మన్ కలగర వీర్రాజు తెలిపారు.

### విద్యుత్ షాక్తో గాయపడ్డ ఎలక్ట్రీషన్ కు పూర్తి వైద్యం

– ఆర్థిక సహాయం అందించాలి : సిపిఎం విజ్ఞప్తి

కామవరపు కోట,మేజర్ న్యూస్ : మండలంలోని ఆడమిల్లి లో విద్యుత్ షాక్ తో గాయపడ్డ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ బి వంశీకి పూర్తి వైద్యం, ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. ఆడమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మద్దుకూరు ఫీడర్ వద్ద తెగిపోయిన జంపర్ సరిదిద్దే ప్రయత్నంలో విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. అక్కడ ఏర్పడిన సాంకేతిక సమస్యకు కూడా అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. సాంకేతిక విషయాలతో ముడి పెట్టకుండా విద్యుత్ శాఖ,ప్రభుత్వం ఎలక్ట్రీషియన్ వంశీకి పూర్తి వైద్యం అందించడంతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## పేకాట శిబిరంపై పోలీస్ల దాడి : నలుగురిపై కేసు నమోదు

చింతలపూడి,మేజర్ న్యూస్ : చింతలపూడి శివారు మైదాన ప్రాంతంలో పేకాట నిర్వహిస్తున్న వారిపై స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. నలుగురిపై కేసు నమోదు చేసి,వారి వద్ద నుండి రూ.9,300 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## పడకేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్



పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రూ.1కోటి 50లక్షలతో భవనం నిర్మించి ల్యాబ్ నెలకొల్పారు,ఏఈఈ లకు దీనిపై శిక్షణ ఇచ్చి రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు,ఈ ల్యాబ్లో విత్తనాలు,ఎరువులు పురుగు మందులు నాణ్యతా పరీక్ష కేంద్రంగా పిలవబడే ఈ సముదాయంలో, పశుసంవర్ధక శాఖ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఉంది.మత్స్యశాఖ ఆక్వా కల్చర్ ప్రయోగశాలలో మట్టి, నీరు, మేత, నాణ్యత తనిఖీ, వ్యాధుల నిర్ధారణ కేంద్రం కూడా ఉంది, అయితే ఈ భవనం తాళాలు వేసి ఉండడం రైతుల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని, పలువురు సన్న కారు రైతులు ఆవేదన చెందుతున్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కనీసం ఈ శాఖపై కన్నెత్తి చూసే అధికారులు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది, ప్రజాధనాన్ని ఇలా బహుళ అంతస్తులు కట్టి ఒక ప్రభుత్వం మారాక మరో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఇలా గాలికి వదిలి వేయడం పై రైతులు మండిపడుతున్నారు,

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



భీమవరం,మేజర్ న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈనెల 6న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీకోసం కాల్‌సెంటర్1100సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన న్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీ కోసం వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్నిజిల్లా కేంద్రంతో పాటు డివిజన్,మండల,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదామున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 18 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ చట్టం

– కైకలూరులో ర్యాలీలు,ధర్నాలకు అనుమతి తప్పనిసరి : డిఎస్‌పి



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ 18వ తేది వరకు అమలులో ఉన్నట్టు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కైకలూరు తహసిల్దార్ ఆదేశాలపై 163, బిఎన్ఎస్ఎస్ యాక్ట్,144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎవరైనా పబ్లిక్ మీటింగ్, ప్రదర్శనలు,ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలంటే స్థానిక పోలీస్ అధికారి నుంచి ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు.ఏదైనా ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంటే,పోలీస్ అధికారి ఆ సమావేశాన్ని నిషేధించవచ్చు లేదా ఆంక్షలు విధించవచ్చన్నారు. అనుమతి లేకుండా మీటింగ్,ర్యాలీ నిర్వహిస్తే అదే పోలీస్ యాక్ట్ లోనూ లేదా ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయవచ్చని డిఎస్పి తెలిపారు.

## నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల ఏలూరు రాక



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 6వ తేదీ ఏలూరు జిల్లాలో పర్యటించను న్నారు.ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక సర్.సి.ఆర్.రెడ్డి డిగ్రీ కాలేజ్ ఆడిటోరి యంలోజరిగే 'స్వచ్ఛాంధ్రఅవార్డుల' పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొంటారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం హైదరాబాద్‌కు చెందిన కల్లూరి వెంకట రామ శివ సాయి శశాంక దంపతులు స్వామి వారిని దర్శించుకుని రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## వైసిపి ఎస్ఇసి సభ్యుడిగా నియమితులైన వీరన్నకు 'చెల్లెం' శుభాకాంక్షలు



నరసాపురం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్య మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేస్తున్న పెండ్ర వీరన్నను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా ఆదివారం ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు,ప్రముఖ న్యాయవాది చెల్లెం ఆనంద్ ప్రకాష్ , ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులైన పెండ్ర వీరన్నను శాలువతో సత్కరించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి బడుగు బలహీన,పేద వర్గాల కోసం పెట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని,ఆ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పనిచేసి నీపై పెట్టిన ఈ బాధ్యతను మరింత కష్టపడి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని అన్నారు. సంచారజాతుల కోసం చేస్తున్న కృషిని ఆనంద ప్రకాష్ అభినందించారు.

## అభివృద్ధి కోసమే జనసేనలో చేరిక : ఎంపీటీసీ దేవికారాణి



పెంటపాడు, మేజర్ న్యూస్ : పెంటపాడు మండలం మీనవల్లూరు, రామచంద్రాపురం ఎంపీటీసీ కరిమజ్జి దేవికారాణి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. 4 సంవత్సరాల పాటు ఆనాటి శాసనసభ్యులు కొట్టు సత్యనారాయణతో కలిసి ప్రయాణించామని మా గ్రామానికి ఏ విధమైన ఉపకారం చేయలేదని తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసమే మాకు మేము గా జనసేన పార్టీ కండువా కప్పుకున్నామని సొసైటీకి 10 లక్షలు,రోడ్లో డ్రైనేజీలు మరమ్మత్తుల నిమిత్తం 15 లక్షలు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారని తెలియజేశారు. కొద్దిరోజుల క్రితం అధికార పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ నాయకులను బెదిరిస్తున్నారని వాక్యాలు చేసిన కారణంగా దేవికా రాణి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టిని కలిసిన నూతన ఎంపిడిఓ చంద్రశేఖర్



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : గ్రామాల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.చంద్రశేఖర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్టాయని వాటి ఫలితాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో ను కోరారు.నిత్యం ప్రజల్లో మమేకమై పనిచేయాలని నిరంతరం గ్రామ సమస్యల పరిష్కారించే విధంగా మీ కార్యచరణ ఉండాలని సూచించారు.

### నేడు,రేపు జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ పర్యటన



ఏలూరు,మేజర్ న్యూస్ : జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారు.6వ తేదీ సోమవారం ఉదయం7.30ని.లకు రాజ మహేంద్రవరం నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి గోపాలపురం, కొయ్యలగూడెం, కన్నాపురం, బుట్టాయిగూడెం, దొరమామిడి, అలివేరు మీదుగా మోదెల గ్రామానికి చేరుకుంటారు. ఉదయం ఉ.11.30 మోదెలలో స్థానిక షెడ్యూల్డ్ తెగల సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మ.2 గంటలకు రామన్నగూడెం మీదుగా లంకపాకల ఆశ్రమ పాఠశాల చేరుకొని పాఠశాలను సందర్శిస్తారు. సా.4.30 ని.లకు లంకపాకల నుండి కోటరామచంద్రాపురం చేరుకొని అధికారులతో సమావేశం నిర్వహిస్తారు.కోటరామచంద్రాపురంలో రాత్రి బస చేస్తారు. ఈనెల 7వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు కోటరామచంద్రాపురంలో పునరావాస కార్యక్రమాల ప్రణాళిక అంశంపై అధికారులతో సమావేశమవుతారు.అనంతరం మ.2.ల నుంచి ఏలూరు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్,అటవీ అధికారి, విద్యుత్ శాఖ ,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశంలో పాల్గొంటారు.అదేరోజు సా.5.30 ని.లకు కోటరామచంద్రాపురం నుండి రోడ్డు మార్గం ద్వారా రాజమహేంద్రవరం బయలుదేరి వెళతాయారు.

# 7న ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి ధర్నాకు ఏపీఎస్‌టిఏ మద్దతు

– రాష్ట్ర సహా అధ్యక్షులు స్టీవెన్,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ,ప్రసాద్



ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఒక్క డిఏ కూడా ప్రకటించ లేదని,ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, ఇది ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని ఏపీ రాష్ట్ర సహ అధ్యక్షులు స్టీవెన్,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట రమణ,ప్రసాద్ అన్నారు. వెంటనే పెండింగ్ డిఏలు, ఇన్నూ పిఆర్సి కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలని కోరారు. మా ప్రభుత్వం రాగానే పెండింగ్ బకాయిలన్నీ చెల్లిస్తామని, మంచి ఫిట్మెంట్‌తో పిఆర్సి ఇస్తామని,ఐర్ ప్రకటిస్తామని మేనిఫెస్టోలో కూడా పెట్టి 16 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ,ఉపాధ్యాయుల కు ప్రయోజనాలు ఒకటి కూడా ఇవ్వలేదని,ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇది గమనించాలని కోరారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉద్యోగ,ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాప్టో, జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ వివిధ రూపాల్లో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఏపీ ఎస్ టి ఏ నాయకులు హెచ్చరించారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

– మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను విస్తరించింది. 6వ తేదీ సోమవారం మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో 6వ తేదీ ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించు కోవచ్చు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap. gov.in ఫిర్యాదు నమోదు,ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాల ంటే,1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## ప్రకృతి వ్యవసాయంలో చేప బెల్లం ద్రావంతో పిచికారి




కైకలూరు, మేజర్ న్యూస్, కైకలూరు మండలం వేమవరపాడు గ్రామంలో ఆర్ఎస్కే వద్ద చేప బెల్లం ద్రావణం తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అహోబల రావు మాట్లాడుతూ మనకు అందుబాటులో ఉన్న చేపల వ్యర్థాలకు బెల్లం కలిపి 20 రోజులు ఊరబెట్టడం వలన ఈ ద్రావణం తయారవుతుందని దీన్ని రైతులు పంట పొలాలకు స్ప్రే చేయడం ద్వారా మొక్క పెరుగుదలకు, పూత పిందా నిలబడదానికి ఇది బాగా పని చేస్తుందని పురుగుమందులు వాడకాన్ని తగ్గించి మనకు అందుబాటులో ఉన్న ఇలాంటి కషాయాలను ద్రావణాలను రైతులు వినియోగించుకుని, ఆరోగ్యకరంగా ఉండాలని రైతులకు తెలియజేయడం జరిగింది.నీటి సంఘం ప్రెసిడెంట్ వసంతరావు, మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్క రైతులు కూడా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహాయ సహకారాలతో పురుగుమందులు లేని ఆహార ఉత్పత్తులను పండించాలని మండలంలోని వేమవరపాడు గ్రామం రసాయన రహిత గ్రామంగా పేరుగాంచాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం యూనిట్ ఇంచార్జ్ అహోబల రావు, ఐసిఆర్పి గంగాభవాని గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు



పెనుగొండ, మేజర్ న్యూస్: పెనుగొండ బస్టాండ్ సెంటర్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చిత్రపటాలకు ఆటో యూనియన్ సంఘ సభ్యులు ఘనంగా పాలాభిషేకం చేసారు.కష్ట కాలంలో తమకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పిప్పళ్ళ సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ బాలం నాగయ్య, సెక్రటరీ కోట్ల బాబ్జి,భారీ సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న ఎటపాక సీఐ కన్నప్పరాజు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో భ్రమరాంబ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందిరంలో దుర్గ మాత అమ్మవారిని ఎటపాక సీఐ యం.కన్నప్ప రాజు దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. వారికి ఆలయ కమిటీ సభ్యులు దుశాలువా కప్పి, మెమెంటోతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత నాయకులు నలజాల మధు, టీడీపీ నాయకులు ముత్యం సురేష్, ముత్యం నరేష్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణ




**నూజివీడు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ పోలీస్ సిబ్బందితో కలిసి ఆదివారం నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలో బాణాసంచా తయారీ,నిల్వ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కొందరు వ్యక్తులు అక్రమంగా బాణాసంచా తయారీ, నిల్వ లేదా విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం అందిందని, అందువల్ల ఇలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాణాసంచా తయారీకి సంబంధించిన కేంద్రాలు అధికారుల అనుమతులతో మాత్రమే నడపాలన్నారు. పేలుడు పదార్థాలు నిల్వచేసేట ప్పుడు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అనుమతులు లేని వారు తయారీ లేదా విక్రయాలు చేపడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి, అక్రమ బాణాసంచా తయారీ లేదా నిల్వ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 112కు లేదా నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వవల సిందిగా కోరారు.బాణసంచా తయారీ కేంద్రాల వద్ద యజమానులు ఇసుకను,నీటిని అందుబాటులో ఉంచాలని,ఎటువంటి ప్రమాదాలు సంభవించినా ఎదుర్కోవడానికి కావలసినటువంటి చర్యలను తీసుకోవాలని అన్నారు.18 సంవత్సరాల లోపు మైనర్ బాలబాలికలను తయారీ కేంద్రాల వద్ద లేదా విక్రయాల వద్ద వినియోగించరాదని దానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించన చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతా యని హెచ్చరించారు. బాణాసంచా తయారీలో అజాగ్రత్త వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని. పిల్లలు,యువతులు సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## జడ్‌పి హై స్కూల్ అభివృద్ధికి విరాళం అందించిన జడ్పిటిసి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనసేన పార్టీ జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు తాడేపల్లి గూడెం హైస్కూల్ ఆటస్థలం అభివృద్ధి నిర్మాణం కొరకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా ఆర్థికసహాయం చేశారు. ఈ సందర్భం గా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర ఖజానాన్ని ఖాళీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిధులు లేక ప్రజలను తాడేపల్లిగూడెం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయటానికి సహాయం కోరడంతో చాలామంది దాతలు ముందుకు రావడం చాలా ఆనందకు దాయకం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అభివృద్ధిపనులు శరవేగంగా సాగుతున్నా యన్నారు. ప్రతి ఒక్కరూ హైస్కూల్ గ్రౌండ్‌కి, స్విమ్మింగ్ పూల్ కి, ఇండోర్ స్టేడియం, ఇప్పటివరకు దాతల సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నిర్మాణానికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి కోరారు.

## చామకూరి పాలెంలో జీఎస్టీ పై అవగాహన



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని చామకూరి పాలెంగ్రామంలో సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల వస్తువులపై తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు,వ్యాపారులకు చేకూరే లబ్ధిని రామరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు– ఏఎంసి చైర్మన్‌జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, కొండవీటి నరసింహారావు,కొండవీటి వెంకటేశ్వరరావు చామకూరి రమేష్, పులపర్తి రమేష్, మల్లిపూడి పెద్దిరాజు,మల్లిపూడి శ్రీనివాసరావు, కొండవీటి సూర్యనారాయణ,గుబ్బల వంశీ, నాగిడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లతోపాటు లారీ టాక్సీ డ్రైవర్‌కు 15 వేలు ఇవ్వాలి



పాలకొల్లు, మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లకు మాత్రమే కాదు లారీ, టాక్సీ డ్రైవర్లకు, కూడా ఇస్తాం అంటూ మ్యానిఫెస్టోలో చెప్పి మాట మార్చారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఇవ్వని హామీని కూడా ఇస్తున్నాం అంటూ కూటమి నాయకులు. గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉంది, ఎన్నిక హామీలు ఇచ్చిన నాటినుండి లెక్క ప్రకారం 25వేలు ఇవ్వాల్సి ఉండగా ఆటో డ్రైవర్లు సేవలో అంటూ 15 వేలు ఇచ్చి ఆటో డ్రైవర్లను కూడా మోసం చేసింది కూటమి ప్రభుత్వం కాదా అన్నారు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పథకాలన్నీ కొనసాగిస్తానని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లు హామీ ఇచ్చారు. ఇప్పటికీ 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్, మహిళలకు 1500 రూపాయలు నెలకి ఇస్తానని, నిరుద్యోగులకు భృతి కల్పిస్తానని చెప్పి 15 నెలలు గడుస్తున్నా ఆ మాట మరిచారని జోగాడ విమర్శిస్తున్నారు,

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



కాకినాడ, మేజర్ న్యూస్ : రేపటి తరానికి చక్కని విద్యను అందించే దిశగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని ఏపీఎస్పీ జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాయత్రి పేర్కొన్నారు. స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో చేరికలు బాగా పెరిగాయి అని అన్నారు. అధ్యాపకులు పాల్ రాజ్ మాట్లాడుతూ 1994 సంవత్సరం నుండి అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులను ప్రశంసించడం, వారి నైపుణ్యాలను అంచనా వేయడంతో పాటు వాటిని మెరుగుపరచడం, బోధనలకు సంబంధించిన సమస్యలను చర్చించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. నిరంతరం తల్లిదండ్రులతో మమేకమై విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటూ మనోధైర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నందున వారికి నాణ్యమైన విద్యను అందించి మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు నిరంతర కృషి చేస్తారని అన్నారు. ఉపాధ్యాయురాలు ఎం.వెంకట రామలక్ష్మి మాట్లాడుతూ అన్నదానాన్ని ఒక యజ్ఞంలా భావించి నిరంతరం అన్నదానం చేసిన డొక్కా సీతమ్మ విగ్రహాన్ని పాఠశాలలో తన సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసినదేనని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభిమానాలను పొందే విధంగా విద్యార్థులకు నైతిక విలువలు బోధిస్తూ ఉత్తమ విద్యను అందిస్తున్నామని రామలక్ష్మి తెలిపారు. ఉపాధ్యాయులు నాగమణి, వర్ధనమ్మ మాట్లాడారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న గాయత్రి, పాల్ రాజ్, రామలక్ష్మి, విజయలక్ష్మి, వర్ధనమ్మ, నాగమణి తదితర ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అద్దాల సత్యనారాయణ, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బుద్ధరాజు సత్యనారాయణరాజు, ఓం నమశ్శివాయ, డాక్టర్ శిరీష, రాజా, రేలంగి బాపిరాజు, పార్థసారథి, కృష్ణమోహన్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న ఎటపాక సీఐ కన్నప్పరాజు



ఎటపాక, మేజర్ న్యూస్ : నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో భ్రమరాంబ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందిరంలో దుర్గ మాత అమ్మవారిని ఎటపాక సీఐ యం.కన్నప్ప రాజు దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. వారికి ఆలయ కమిటీ సభ్యులు దుశాలువా కప్పి, మెమెంటోతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత నాయకులు నలజాల మధు, టీడీపీ నాయకులు ముత్యం సురేష్, ముత్యం నరేష్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో భారీ వైద్య శిబిరం







రాజమండ్రి, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఆదివారం బొమ్మూరు రమాదేవి గార్డెన్స్‌లో కిమ్స్ హాస్పిటల్ మరియు శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మేజర్ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో సుమారు 250 మందికి వివిధ రకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం తెలియజేయడం జరిగినది. ఇందుకు సహకరించిన కిమ్స్ హాస్పటల్ సీఈవో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్.ఎస్.రామరాజు మరియు కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్, వివిధ స్పెషాలిటీ డాక్టర్లు స్టాఫ్ పాల్గొని పరీక్షలు నిర్వహించారు వారందరికీమందులు ఉచితంగా అందజేశారు.

శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ లయన్ డాక్టర్ మద్దాల రామ్‌కుమార్ వైద్యుల సహకారంతో డెంటల్ ట్రీట్మెంట్ గురించి కూడా వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో రామాదేవి గార్డెన్స్ శ్రీ సతీష్ మరియు మిత్రబృందం అందరికీ ఆతిథ్యం ఇవ్వడం జరిగినది. ఇందు లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు మెగా హెల్త్ చెకప్ క్యాంప్ ప్రారంభిస్తూ లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం చేయు వివిధ కార్యక్రమాలు అందరికీ రోల్ మోడల్‌గా ఉంటుందని అన్నారు. లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం వారికి అభినందలు తెలియజేసినారు. ఈ సమావేశంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు జోన్ చైర్పర్సన్ లయన్స్ గుప్తా, క్లబ్ ప్రెసిడెంట్ లైన్ కిరణ్ కుమార్, క్లబ్ అడ్మిన్ గ్రంధి వసంత, డిసిటి కక్కిరాల బుచ్చిరాజు, ఏరియా గవర్నర్ రిప్రజెంటేటివ్ మాధవరావు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, మద్దుల సుబ్రహ్మణ్యం, రాఘవరావు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం హైదరాబాద్, బండ్లగూడకు చెందిన కూచుబట్ల శ్రీగిరి, సుధా దంపతులు, వారి కుటుంబ రూ.1,00,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం హైదరాబాద్‌కు చెందిన కల్లూరి వెంకట రామ శివ సాయి శశాంక దంపతులు స్వామి వారిని దర్శించుకుని రూ.10,116లు విరాళంగా అందించారు. దాతలకు అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆటో డ్రైవర్ కళ్ళలో సంతోషం నింపిన కూటమి ప్రభుత్వం



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామపంచాయతీలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష విజయభాస్కర్ ఆదేశాలతో ఆటో డ్రైవర్ సేవలో పథకం ఆటో డ్రైవర్లతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి (శ్రీనివాస్) మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి మాట నెరవేర్చిందని, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అందరూ హర్షధ్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ గొల్లపల్లి వీర వెంకట కిరణ్ కుమార్, గ్రామ కమిటీ సెక్రటరీ మల్ల పద్మారావు, బూత్ కన్వీనర్ మేడిపల్లి రఘు, యన్నమ్ ప్రశాంత్, సీనియర్ తెలుగుదేశం కార్యకర్తలు కొత్తపల్లి రాజశేఖర్, పడాల రాజారావు, గద్దం నాగరాజు, అడపా రమేష్, కాటిబోయిన నాగేశ్వరరావు, మేటికోటి రమేష్, ఈదుల వెంకన్న, బుడగం హరినాథ్, మల్లెల శేఖర్, చంద్రు ప్రదీప్ కుమార్, తెలుగుదేశం శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో రైతు సంఘం జిల్లా మహాసభలు



ఏలూరు,మేజర్ న్యూస్ : ఈ నెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ చెప్పారు. ఆదివారం అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మూడేళ్లకు ఒకసారి అన్ని స్థాయిల్లో సంస్థాగతంగా రైతు సంఘం మహాసభలు జరుగుతాయని చెప్పారు.

ఇటీవల కాలంలో కోకో, ఆయిల్ పామ్, కొబ్బరి, వరి, మొక్కజొన్న, అపరాలు, పత్తి, వర్జీనియా పొగాకు తదితర పంటల రైతుల సమస్యలపై అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఫలితంగా అనేక రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై పోరాడుతున్నామని చెప్పారు. రైతాంగ సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం కోసం జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న రైతు సంఘం జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, కె.జలపాలు సహాయ కార్యదర్శులు బొడ్డు రాంబాబు, కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో రూ.5లక్షలతో 68 సేవాకార్య క్రమాలు



**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా గవర్నర్ సిహెచ్ఎన్‌వివిఎస్ ప్రసాద్ అధికార పర్యటనలో భాగంగా 68 సేవాకార్యక్రమాలుతో రూ.5 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేశారు. సేవా కార్యక్రమాల వివరాలుఇలా వున్నాయి. పేద విద్యార్ధులకు 14సైకిల్స్,సిమెంట్ బెంచ్‌లు 10,స్కాలర్షిప్స్, వైద్య,విద్యా సహాయం ముగ్గురికి, 6గురికి నిత్యావసర సరుకులు,6 కట్టుమీషన్స్ ,వాసవి అమ్మవారి ఆలయ నిర్మాణంనకు రూ.250వేల ఏడు కేసీజీఫ్‌లు 17500,4 నూతన సభ్యత్వంలు, నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ పాదర్తి శివ నాగేశ్వర రావు,సెక్రటరీ కె రఘు,ట్రీసరర్ పి కొండ ప్రకాశ్, క్యాబినెట్ ట్రీసురేర్ సి హెచ్ వెంకటేశ్వర రావు,గాదె జనార్ధ గుప్త,మాటూరి వివి నరసింహ మూర్తి, ఎస్ మైథిలి,కమిటీ చైర్మన్ కేవీఆర్ కె మోహన్,జిల్లా ఆఫీసర్స్ శ్రీఖకొల్లు కామేశ్వర రావు,పచ్చిగోళ్ళ మూర్తి,సభా వాక్యాత తెలనాకుల సత్యనారాయణ,సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు జంగారెడ్డిగూడెంలో బాలుర హైస్కూల్లో క్రీడా పోటీలు

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెంలోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లో ఈనెల 6వ తేదీ సోమవారం నుండి స్కూల్ గేమ్స్ ఫెరడేషన్ (యు జి ఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ -14 అండర్ -17 బాల బాలికలకు కబాడీ,కోకో,వాలీబాల్ , చెస్, యోగ ,అథ్లటిక్స్, షటిల్ పోటీలలో ఎంపికలు జరుగుతాయని స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాట్నాల సోమ శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వే తర పాఠశాలల విద్యార్థులు ఎంపికలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి

# నిమజ్జనం



ఏలూరు,మేజర్‌న్యూస్:స్థానిక తంగేళ్లమూడి 28వ డివిజన్, సీతారామ నగర్ చెరువుగట్టుపై వేంచేసియున్న శ్రీ విఘ్నేశ,శ్రీరామాలయ,శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ నేపథ్యంలోనే ఆదివారం మేళతాళాలతో మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారి సంకీర్తనలతో భజనలతో ఘనంగా నగర పురవీధులలో సంచరిస్తూ అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో బీడీ కాలనీ, లునాని నగర్,లక్ష్మీ నగర్,సీతారామ నగర్ చెరువుగట్టు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు,కుంకుమ, పువ్వులు,పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు వై.సృజన శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,వాహనానికి ప్రత్యేక అలంకరణ చేసి కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. వాహనంపై నుండి మహిళా సేవకులు భక్తులకు ప్రసాదాలను వితరణ చేశారు.

# న్యాయంపల్లిలో పేకాట స్థావరంపై దాడి : ఐదుగురిపై కేసు నమోదు



పెదవేగి,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,నూజివీడు డిఎస్పి కెవివిఎన్ విప్రసాద్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల భాగంగా, పెదవేగి సీఐ సిహెచ్. రాజశేఖర్‌కి రాబడిన సమాచారం పై పోలీసులు న్యాయంపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై అకస్మాత్తుగా దాడి నిర్వహించారు.

ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి మొత్తం రూ.9,300 నగదును స్వాధీనం చేసుకుని,వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, పేకాట కోడిపందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారి సమాచారాన్ని డయల్ 112 ఈకు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

## 12న దివ్యాంగులకు కృత్రిమ కాళ్ల స్క్రీనింగ్ శిబిరం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఏలూరు హేలాపురి లయన్స్ సమగ్ర సేవా ట్రస్ట్ జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. స్థానిక రామచంద్ర స్కూలు పక్కన గల లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల కాళ్ళ కొలతలు కొరకు శిబిరంలో పేర్లు నమోదు చేసుకునేవారు ఈ నెల 10వ తేదీలోపు అధ్యక్షులు దాసరి శేషు కుమార్ 99512 91139,వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి పండు 93942 27273,మద్దిపాటి నాగేశ్వరరావు 97012 52277,దేవినేని రమాదేవి 94941 74394, నెంబర్లలో పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. సత్యసాయి సెంటర్ ,యుఎన్‌వి వారి సహకారంతో నిర్వహించే ఈ శిబిరంకు సర్వీసు పార్ట్నర్స్‌గా రావి పద్మ కుమారి కృత్రిమ కాళ్ల తయారీ కేంద్రం ఏలూరు,రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

## మద్దిలో శ్రీ స్వామివారి కళ్యాణం, హనుమద్ హెూమం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం శ్రీసువర్చలా హనుమద్‌కళ్యాణం,హనుమద్ హెూమాలు అత్యంత వైభవంగా జరిగాయి. హనుమద్ హెూమం ప్రతి ఆదివారం జరుగునని, ఈ కార్యక్రమాలన్నీ పర్యవేక్షకులు బి.రాజ కుమార్ పర్యవేక్షణలో జరిగినట్లు ఆలయ సహాయ కమిషనర్,ఈవో ఆర్.వి చందన తెలిపారు.

## గంగానమ్మ స్నాన సంబర మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి





**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 41,42 డివిజన్ల వద్ద పాత వాటర్ ట్యాంక్ రోడ్డులో ఉన్న గంగానమ్మ స్నాన సంబర మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, 41 వ డివిజన్ ఇంచార్జ్ జాగాని సంతోషి ప్రసాద్, 42వ డివిజన్ ఇంచార్జ్ త్రిపర్ణ శ్రీదేవి రాజేష్,జనసేన ఇంచార్జ్ అగ్గాల శ్రీనివాస్,డివిజన్ నాయకులు జంపా సూర్యనారాయణ,అగ్గాల తాతారావు,వేగిరెడ్డి శంకర్,కోలా సురేష్,శెట్టి సరిత,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపానికి భూమి పూజ





**అమలాపురం /నర్సాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురంలో అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండప శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రికొల్లు రవీంద్ర విచ్చేసి అగ్నికుల క్షత్రియులకు కళ్యాణ మండపానికి నిధులు ఇచ్చినందుకు అమలాపురం శాసనసభ్యులు ఆనందరావుకి అభినందనలు తెలిపారు. కల్యాణ మండపానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి అధిక నిధులు తెచ్చేలా ప్రయత్నిస్తానని అన్నారు. మల్లాడి కృష్ణారావు మాట్లాడు తూ మత్స్యకార సోదరులు అందరూ ఐక్యంగా ఉండి కులాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడు తూ అగ్నికుల క్షత్రియ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వంఅండగా ఉంటుందని కూటమి ప్రభుత్వానికి అగ్నికుల క్షత్రియుల మద్దతు తెలపాల ని కోరారు. రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అగ్నికుల క్షత్రియ మత్స్యకార సోదరులందరికీ మంచి రోజులు వచ్చాయని కూటమి ప్రభుత్వం ద్వారా వచ్చే వంద శాతం నిధులుఅగ్నికుల క్షత్రియ మత్స్యకార అభివృద్ధికి ఉపయోగిస్తామని కూటమి మత్స్యకారుఅభివృద్ధికికట్టుబడి ఉందని అగ్నికుల క్షత్రియులు మత్స్యకారు సోదరులుకూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు,పొన్నాల నాగబాబు,వాతాడి కనకరాజు. ఆదినారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల నివాసితులకు అడుగడుగునా సమస్యలే !

**– ఫీజు రీయింబర్స్మెంట్ సొమ్ము రుణం కింద జమచేసుకోవడం ఏమిటి ?**



**పాలకొల్లు,మేజర్న్యూస్:** పెంకిలపాడు గ్రామంలో ప్రభుత్వ టిడ్కో గృహాలలో నివసిస్తున్న నివాసితులకు అడుగడుగునా ఆటంకాలే, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014లో పేద ప్రజలకు అపార్ట్మెంట్ సంస్కృతిలో గృహాలు నిర్మించి కొందరికి ఇచ్చారు, లబ్ధిదారుడు లక్ష రూపాయలు చెల్లించి మిగిలిన సొమ్ము బ్యాంకు రుణం పొంది నెలవారీ కట్టెల అప్పటి ప్రభుత్వం ప్రతిపాదన, 2019 ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలలో భాగంగా వైసిపి అధికారంలోకి వస్తే, లక్ష రూపాయలు కట్టే లబ్ధిదారుడు సొమ్ము యాభై వేలు కుదించింది , 50వేలు సింగిల్ బెడ్ రూమ్ కి 25 వేలు చెల్లించే విధంగా అప్పటి హామీ ఇచ్చారు ,జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇది అమలు చేశారు, ఇప్పటికీ గృహాలలో నివసించే లబ్ధిదారులపై బ్యాంకు అధికారులు నోటీసులు ఇస్తూ తలుపులకు నోటీసులు అంటించే నానా హైరానా చేస్తున్నారని, లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు, తమ పిల్లలు చదువుకునే క్రమంలో ఫీజు రీయిం బర్స్మెంట్ బ్యాంకు అకౌంట్కి పడగానే బ్యాంకు అధికారులు రుణంకింద జమవేసుకోవడంతో వారి పిల్లలను చదివించాలా, లేదోనని భయాందోళన చెందుతు న్నారు,ఈ సముదాయం లో నివసించే బొడ్డుపల్లి కిరణ్ కుమార్ రాజు తన కుమార్తె బీటెక్ చదువుతుందని ఫీజు రియంబర్స్మెంట్ పడగానే బ్యాంకు అధికారులు జమ చేసుకున్నారని, ఆవేదన చెందుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం రుణాలు మాఫీ చేస్తారా లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# హత్య కేసులో ఆరుగురు నిందితులు అరెస్ట్

**– విలేకరుల సమావేశంలో డిఎస్పి రవిచంద్ర వెల్లడి**




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంనకు చెందిన కర్రి రాజేష్ (24) హత్య కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని డిఎస్పి యు. రవిచంద్ర తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రవిచంద్ర హత్యకు గల వివరాలను వెల్లడించారు. ఈ కేసులో షేక్ ఖాసిం,షేక్ నాగూర్ మీరా,వాసంశెట్టి రామచంద్ర,పవన్ కుమార్ అలియాస్ స్కైలాబ్, సమ్మంగి మంగరాజు, షేక్ జహీరుద్దన్ అలియాస్ చోటు, మరీదు సాయి అలియాస్ సైకో సాయిలను శనివారం సాయంత్రం పాత బైనేరు బ్రిడ్జి సమీపంలో సిఐ ఎం.వి సుభాష్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారని తెలిపారు. నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రెండు కత్తులు,రెండు మోటార్ సైకిళ్లు,ఒక స్కూటీ,5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. మృతునితో సహా ఆరుగురు నిందితులు పాత నేరస్తులే అని,నిందితులపై రౌడీ షీట్లు త్వరలోనే ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిందితులందరూ 30 సంవత్సరాల లోపు వారు కావడం విశేషం. కేసు వివరాలను డిఎస్పి రవిచంద్ర వెల్లడిస్తూ మృతుడు కర్రి రాజేష్,నిందితులు షేక్ ఖాసింలు కలిసి ఇంటి దొంగతనాలు చేసేవారని,గతంలో వంగల్ జిల్లాలో చేసిన దొంగతనల్లో వచ్చిన సొత్తు పంపకాల విషయములో వారి మధ్య విభేదాలు వచ్చాయని, రాజేష్ పై కక్ష పెంచుకొని ఖాసిం తన అన్నలు నాగూర్ మీరా,జహీరుద్దీన్, స్నేహితులు రామచంద్ర కుమార్, మంగరాజు,మరీది సాయి రాజేష్ ను హత్య చేయటానికి ప్రణాళిక రచించారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన రెండు పదునైన కత్తులను కొనుగోలు చేశారని తెలిపారు. ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం సుమారు 12గంటల15 నిమిషాలకు నిందితుడు రాజేష్ను పల్సర్ మోటార్ సైకిల్ పై బలవంతంగా ఎక్కించుకొని జంగారెడ్డిగూడెం శివారులోని బైనేరు వాగు పక్కన గల తుప్పల వద్ద తీసుకు వెళ్లారన్నారు. అక్కడ ఆరుగురు నిందితులు రాజేష్ ను తీవ్రంగా కొట్టి,టవల్తో అతని కాళ్లు ,చేతులు కట్టి వేసి పొట్టలో కత్తితో పొడిచి, పీక కోసి అత్యంత దారుణంగా హత్య చేశారని డిఎస్పి రవిచంద్ర తెలిపారు. ఎస్సై షేక్ జబీర్ ఘటనపై ఫిర్యాదు అందగానే కేసును నమోదు చేసి అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను ఆదివారం తమ తదుపరి చర్యలు నిమిత్తం న్యాయ స్థానంలో హాజరు పరుస్తామని వివరించారు. దర్యాప్తు అధికారి సీఐ సుభాష్, సహకరించిన సిబ్బందికి రివార్డు కొరకు జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయడం జరిగిందని వివరించారు. ఎస్సై ఎస్ కే జబీర్,ఎంఎన్ వీలు ఎన్ సంపత్ కుమార్,పిసీలు రమేష్,మణి కుమార్, సత్య నారాయణ,అబ్బులు,షాను దిలీప్ రవి కుమార్,హెూంగార్డు సతీషలను రివార్డు కొరకు సిఫార్సు పంపించడమైనదని డిఎస్పి మీడియాకు తెలిపారు. హత్య జరిగిన 24 గంటల సమయంలోనే నిందితులను పోలీసులు పట్టుకోవడంతో పలువురు పోలీస్ అధికారులను అభినందిస్తున్నారు.

# తెరుచుకోని అంగన్వాడి కేంద్రం - పట్టించుకోని అధికారులు



**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** నాణ్యమైన పౌష్టికాహారం అందని ద్రాక్షగా మారింది. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించటంలో అంగన్ వాడి ఆమడ దూరంలో ఉంది. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పేద చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు బక్క చెప్పి పోతున్నారని గ్రామస్తుల నుండి ఆరోపణలు వెల్లు విరుస్తున్నాయి. మండలంలోని వెలుతురు వారి గూడెం గ్రామంలో ఉన్న అంగన్ వాడి కేంద్రం సక్రమంగా తీయటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంగన్వాడి కేంద్రం తెరవని రోజున పేద చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు చెందవల సిన పాలు గుడ్లు తదితర ఇస్తారా అని ప్రశ్నిస్తున్నారు. సంబం ధిత శాఖ అధికారులు అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయో లేదో చూసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని మండిపడుతున్నారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి భవనం మరమ్మతులకు గురై అధ్వానంగా తయారవడంతో ఒక ఇంటిలో ఏర్పాటు చేశారు. అంగన్వాడి కేంద్రం సక్రమంగా తీయడం లేదని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా చీమకుట్టినట్టుగా లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెలుతురువారి గూడెం అంగనవాడి కేంద్రంపై ఫిర్యాదులు వస్తే సిబ్బందిని హెచ్చరి ంచామని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి తెలిపారు.

# వైసీపీ నుండి జనసేనలో చేరిక



**నరసాపురం,మేజర్న్యూస్:** జనసేన పార్టీ కార్యాలయంలో, పవన్ కళ్యాణ్ ఆశయాలు,బొమ్మిడినాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై, స్థానిక3వ వార్డుకు చెందిన నల్లి కృష్ణ ప్రసాద్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆయనకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు పురస్కారాలు అందజేసిన విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** గ్రామీణ స్థాయిలో ఆటలలో పాల్గొని ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నారని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారంపాతపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి యూత్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు పురస్కారాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ యువతలో క్రీడాపట్ల ఉన్న ఆసక్తి అభినందనీయమని, ఇలాంటి క్రీడా పోటీలు యువత శారీరకంగా,మానసికంగా పటిష్టంగా మారేందుకు దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన,టీడీపీ, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.